“ఒక వ్యక్తి ఉన్నాడు; నాకు తెలిసినంతవరకు, మస్జిదు నుండి అతని ఇల్లు ఉన్నంత దూరంగా ఇల్లు కలిగిన వారెవరూ నాకు తెలియదు. అతను ఎప్పుడూ జమా’అత్ తో నమాజును ఆచరించుటను కోల్పోలేదు

ఉబయ్ ఇబ్న్ కా’బ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ఒక వ్యక్తి ఉన్నాడు; నాకు తెలిసినంతవరకు, మస్జిదు నుండి అతని ఇల్లు ఉన్నంత దూరంగా ఇల్లు కలిగిన వారెవరూ నాకు తెలియదు. అతను ఎప్పుడూ జమా’అత్ తో నమాజును ఆచరించుటను కోల్పోలేదు. అతనితో ఇలా అనబడింది, లేదా నేనే అతనితో బహుశా ఇలా అని ఉంటాను: “మీరు ఒక గాడిదను కొనుక్కుంటే బాగుండేది, చీకటి రాత్రులలో, మండే ఇసుకలో దానిపై ఎక్కి రావడం తేలికగా ఉంటుంది.” దానికి అతడు ఇలా అన్నాడు “నా ఇల్లు మస్జిదు ప్రక్కన ఉండడం నాకు ఇష్టం లేదు,
ఎందుకంటే నేను మస్జిదుకు వచ్చినపుడు మరియు (మస్జిదు నుండి) తిరిగి ఇంటికి నా
కుటుంబం వద్దకు వెళ్ళినపుడు నేను వేసే అడుగులు లెక్కించబడి నమోదు చేయబడాలని నేను కోరుకుంటున్నాను.” అది విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నిశ్చయంగా అల్లాహ్ వాటినన్నింటినీ నీ కొరకు సేకరించినాడు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీథులో ఉబయ్ ఇబ్న్ కాబ్ రదియల్లాహు అన్హు ఇలా తెలిపినారు: అన్సారులకు చెందిన ఒక వ్యక్తి మస్జిదు అన్నబవీ నుండి చాలా దూరంలో నివసించేవాడు, అయినప్పటికీ అతను ఒక్క నమాజును కూడా కోల్పోలేదు; అతను ప్రతి నమాజును ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఆచరించేవాడు. అతనితో ఇలా అనబడింది: “రాత్రి చీకటిలో మరియు పగటిపూట ఎండలో స్వారీ చేయడానికి మీరు ఒక గాడిదను కొనుక్కోగలిగితే బాగుండేది కదా”. దానికి అతను ఇలా జవాబిచ్చాడు: “నా ఇల్లు మసీదు పక్కన ఉండటం నాకు ఇష్టం లేదు. నేను మస్జిదుకు నడుచుకుంటూ రావడం, మరియు తిరిగి ఇంటికి నా కుటుంబం వద్దకు వెళ్ళడం అల్లాహ్ నా కొరకు నమోదు చేయాలని కోరుకుంటున్నాను.” అతని మాటలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి చేరగా, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “వాటన్నింటినీ అల్లాహ్ నీ కొరకు సమీకరించినాడు.”

http://sunnah.global/hadeeth/te/show/3561